

ప్రసిద్ధ నాటక కర్త 'పల్లేటి' స్మృతికి నివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్ : పండరాది నాటకాలు రాసి మన జిల్లా కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్ స్మృతికి వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, డాక్టర్ కొప్పోల రెడ్డి శేఖర్ రెడ్డి, నాటక రంగ కళాకారులు శనివారం కడపలో ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కథలు, కథానికలు, నవలలు, కవితలు, గేయాలు, వ్యాసాలు, నాటకాలు, నాటికలు, హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు, నృత్య నాటికలు ఎన్నో ప్రక్రియల్లో నైపుణ్యం చూపిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్ మరణం నాటక రంగానికి తీరని లోటన్నారు. 1954, డిసెంబర్ 3 వ తేదీన కడప జిల్లా రాయచోటి తాలూకా గడికోట గ్రామంలో లక్ష్మీ కులశేఖర్ జన్మించారని పేర్కొన్నారు. ఆయన 250కి పైగా పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలను సమ ప్రతిభతో రాశారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నంది నాటక పోటీల్లో ఎక్కువ నంది బహుమతులు గెలుచుకున్న ఘనత పల్లేటికే దక్కుతుందని చెప్పారు.

నేడు గండికోటకు కృష్ణా జలాలు

- 11,500 క్యూసెక్కులు విడుదల
- పూర్తిస్థాయి నీటి నిల్వపై దృష్టి
- స్థానిక ఎమ్మెల్యేలు హాజరు



అవుకు రిజర్వాయర్ వద్ద కృష్ణా జలాలకు జల హారతి ఇస్తున్న మంత్రి, జెసి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు గండికోట రిజర్వాయర్‌కు కృష్ణాజలాలు రానున్నాయి. ఈమేరకు నీటిపారుదలశాఖ ఇంజినీరింగ్ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన అవుకు రిజర్వాయర్ నుంచి శనివారం జిల్లాకు చెందిన స్థానిక ఎమ్మెల్యేల సమక్షంలో 11500 క్యూసెక్కులను విడుదల చేశారు. ఆదివారం సాయంత్రానికి గండికోట రిజర్వాయర్‌లోకి కృష్ణాజలాలు చేరనున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లు శ్రీశైలం, నాగార్జునసాగర్ పూర్తి స్థాయిలో జలకళను సంతరించుకున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో గండికోట రిజర్వాయర్‌కు నీటిని విడుదలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇందు లోభాగంగా అవుకు రిజర్వాయర్‌కు చెందిన కుడి నుంచి 5 వేలు, ఎడమ టన్నెల్ నుంచి 6,500 వేల క్యూసెక్కుల చొప్పున 11,500 వేల క్యూసెక్కులను విడుదల చేశారు. జిల్లాకు చెందిన చీఫ్ ఇంజినీర్, సహా పలువురు ఇంజినీరింగ్ యంత్రాంగం గండికోట కాల్వల పరిస్థితులను పరిశీలించిన సంగతి తెలిసిందే. కొన్ని రోజులుగా వస్తున్న నాలుగు టిఎంసిల కృష్ణాజలాల నిల్వతో అవుకు రిజర్వాయర్ పూర్తిస్థాయిలో జలకళను సంతరించుకుంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అవుకు రిజర్వాయర్ నుంచి సుమారు నెల రోజులపాటు నిరంతరంగా నీటిని విడుదల చేయనున్నారు. దీంతో గండికోట రిజర్వాయర్‌ను పూర్తి స్థాయిలో నిల్వ చేయడంపై దృష్టి సారించనట్లు తెలుస్తోంది. గండికోటను పూర్తి స్థాయిలో నీటి నిల్వ చేయడం ద్వారా ఛాద్ ప్రొద్దుటూరు ముంపు గ్రామాలు, కాలనీలను బ్యాక్‌వాటర్ ముంచెత్తే అవకాశం ఉందనే ఆందోళన నెలకొంది.

త్వరలో బ్రహ్మసాగర్‌కు కృష్ణాజలాలు!

తెలుగుగంగలో అంతర్భాగమైన ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 సబ్సిడీ రిజర్వాయర్లకు జిల్లానీటిపారుదలశాఖ నీటిని విడుదల చేసింది. ఈమేరకు శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కలెక్టర్ లోతేటి శివశంకర్, చీఫ్‌ఇంజినీర్ మల్లికార్జునరెడ్డి, సూపరిండెంట్ ఇంజినీరింగ్ వెంకటరామయ్య జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలిగోడు రిజర్వాయర్ నుంచి విడుదల చేసిన ఐదు వేల క్యూసెక్కుల్లో బీజీజీ పోగా 2,500 క్యూసెక్కులు ఎస్ఆర్-1 రిజ ర్వాయర్‌కు చేరుతోంది. తాజాగా ఎస్ఆర్-1 రిజర్వాయర్ నిండిన నేపథ్యంలో ఎస్ఆర్-2లోకి కృష్ణాజలాలు చేరుతున్నాయి. సబ్సిడీ రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నిండిన అనంతరం 61 రోజుల వ్యవధిలో బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌ను పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయడంపై ఇంజినీరింగ్ యంత్రాంగం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

అవుకు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

అవుకు రిజర్వాయర్ నుంచి కృష్ణమ్మ జలాలను గండికోట ప్రాజెక్టుకు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో పాటు కడప జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కలిసి శనివారం జలసిరికి హారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్ నుండి జి.ఎన్. ఎస్.ఎస్ కాలువ ద్వారా గండికోట ప్రాజెక్టు కు నీటిని విడుదల చేయడం వలన గండికోట ప్రాజెక్టు, మైలవరం ప్రాజెక్టు కు నీరు అంది దిగువ ప్రాంతాలకు నీటి ఎద్దడి లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, పులివెందుల టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి, ఆయా ప్రాజెక్టు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగు, సాగునీటి కష్టాలు తీరినట్లే

కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్



చెరువులకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పుట్టాసుధాకర్‌యాదవ్, కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - దువ్వూరు(చాపాడు)

నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఎద్దడి నివారణతోపాటు సాగునీటి ఇబ్బందులు లేకుండా చెరువులన్నింటినీ కృష్ణా జలాలతో నింపుతున్నామని కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం దువ్వూరు మండలం చల్లబసాయపల్లె గ్రామ సమీపంలోని ఎస్సార్ 1 బి బండ్ వద్దా కృష్ణా జలాలకు వారు జలహారతి నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హెడ్ రెగ్యులేటర్ వద్ద బటన్ నొక్కి చెరువులకు నీటిని విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షాలకు శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుందన్నారు. తద్వారా నియోజకవర్గ పరిధిలోని తెలుగు గంగ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశామన్నారు. రైతుల తాగు, సాగునీటి ఇబ్బందులను గుర్తించి చెరువులన్నింటికీ నీటిని విడుదల చేస్తున్నామన్నారు. దువ్వూరు మండల పరిధిలోని చింతకుంట, మైదుకూరు మండల పరిధిలోని ఎర్ర చెరువు, లింగాలదిన్నె, శెట్టి వారిపల్లె చెరువులకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అందుకే సకాలంలో కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేశామన్నారు. త్వరలోనే రాజోలి ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయానికి నీటి కొరత లేకుండా చూస్తామన్నారు. తెలుగు గంగ అనుసంధాన కాలువలను అభివృద్ధి పరుస్తామన్నారు. రిజర్వాయర్ వద్దగల గోశాలను సందర్శించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరిస్తామని నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, అన్నవరం సుధాకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు ధనపాల జగన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి : సిపిఎం




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీను

ప్రజాశక్తి - బద్వేలు

స్థానిక మున్సిపాల్టీ పరిధిలో ఉన్న సుందరయ్య కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్నా మంచినీటి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వాలని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్‌ను కోరితే హేళనగా మాట్లాడటం తగదని, అలాంటి అధికారిని ఉన్నత అధికారులు సస్పెండ్ చేయాలని సిపిఎంబద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శ్రీను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో పేదలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ముడియం చిన్ని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడతూ సుందరయ్య కాలనీకి మంచినీటి పైప్‌లైన్ కలెక్షన్ ఇవ్వాలని అనేక దపాలుగా ధర్నాలు, వినతి పత్రాలు ఇచ్చామని చెప్పారు. గతంలో పనిచేసిన కమిషనర్ కృష్ణారెడ్డి కాలనీని పర్యటించి తక్షణమే కనెక్షన్ ఇస్తానని గతంలో హామీ ఇచ్చారన్నారు. కాలనీలో పైపులు ఏర్పాటుచేయాలని అనేకసార్లు ధర్నా, వినతి పత్రాలను మున్సిపల్ కమిషనర్ కృష్ణకు ఇస్తే హేళనగా మాట్లాడారని చెప్పారు. కుళాయి కనెక్షన్ ఇవ్వాలని అడిగితే ' కలెక్టర్, ఆర్‌డిఎ, తహశీల్దార్, మున్సిపల్ చైర్మన్ వంటి వారినుంచి నాకు ఫోన్ చేయించి లేటర్ తీసుకొస్తే అప్పుడు మీకు కనెక్షన్ ఇస్తాను' అని దురుసుగా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. పట్టణంలోని భాకరాపేట చెరువును ఆక్రమించి ప్రభుత్వ అనుమతులు లేకుండా మున్సిపల్ నీటిని దిమ్మెలకు వాడు కుంటుంటే వారిపైన ఎటువంటి చర్యలు తీసు కోకపోవడం వెనక ఆంతర్యం ఏమి టని వార న్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు సమస్యను పరిష్కరించలేనిపక్షంలో పేద ప్రజలతో కలిసి మున్సి పల్ కార్యాలయం నందు ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మోక్షమ్మ, ఆంజనేయులు, రామలక్ష్మమ్మ, ఖైరున్ బి, బాలమ్మ ,దేవి, ఖాదర్ బి, మరియమ్మ, రమాదేవి, బుజ్జి, నరసమ్మ, రమీజా, బాలయ్య, గంగయ్య పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు



147 పరుగులు చేసిన స్వాతిక్

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్- 19 గ్రూపు -బి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో కృష్ణ జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. ఒక వికెట్ నష్టానికి 23 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమ యానికి 105.0 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 335 పరుగులు చేసింది. ఆ జట్టు లోని వరుణ్ సాత్విక్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. 210 బంతులను ఎదుర్కొని 21 బౌండరీలు, ఒక సిక్సర్ సహాయంతో 147 పరుగులు చేసి నాట్ అవుట్‌గా నిలిచారు. కాజా మొహిదీన్ 133 పరుగులు (సెంచరీ) చేశాడు. **కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో** జరుగుతున్న మ్యాచ్‌లో విశాఖపట్నం జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. వికెట్ నష్టపోకుండా 16 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు రెండవ రోజు వాట ముగిసే సమయానికి 89.0 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 381 పరుగులు చేసింది. ఆ జట్టులోని బి. యశ్వంత్ 132 పరుగులు(సెంచరీ), పరం వీర్ సింగ్ 128 పరుగులు (నాటౌట్) చేశారు. నెల్లూరు జట్టులోని భార్గవ్ మహేష్ 3, బాసిత్ కుమార్ 2 వికెట్లు తీసుకున్నారు. **కెఓఆర్ఎం క్రికెట్ మైదానంలో** జరుగుతున్న మ్యాచ్‌లో వికెట్ నష్టపోకుండా 58 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 80.1 ఓవర్లలో 243 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని రాజ్ కుమార్ 65, సుశాంత్ 55 పరుగులు చేశారు. వెస్ట్ గోదావరి జట్టులోని రేవంత్ నాగ కుమార్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకున్నాడు. హర్షవర్ధన్ మూడు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన వెస్ట్ గోదావరి జట్టు రెండవ ఇన్నింగ్స్ లో ఆట ముగిసే సమయానికి 22.0 ఓవర్లలో రెండు వికెట్లను నష్టానికి 66 పరుగులు చేసింది.

రాజీలేని పోరాటాలు యుటిఎఫ్‌కే సాధ్యం

జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్



కడప అర్బన్ : జెండా ఆవిష్కరణలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాజీలేని పోరాటాలు యుటిఎఫ్‌కే సాధ్యమని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ 1974, ఆగస్టు 10 న ఆవిర్భవించి నేటికి 50 సంవత్సరాలు పూర్తిచేసుకుని 51వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఘనంగా స్వర్ణోత్సవ సంబరాలు శనివారం కడప యుటిఎఫ్ భవన్‌లో నిర్వహించారు. ముందుగా యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భావ నాటి నుంచి ఇప్పటి వరకు వరకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అదే వైఖరిని కొనసాగిస్తుందని తెలిపారు. రీ గ్రూపింగ్ స్కేల్స్ ద్వారా ఉపాధ్యాయుల వేతనాల్లో పెరుగుదలకు యుటిఎఫ్ కృషి చేసిందని చెప్పారు. అప్రెంటిస్ విధానం రద్దులోనూ, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తింపజేయడంలోనూ, పారదర్శకమైన బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియలను రూపొందించడంలోనూ యుటిఎఫ్ ముందుండి పోరాటాల ద్వారా ఉపాధ్యాయ రంగ బలోపేతానికి కృషి చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం నూతన పెన్షన్ విధానంతో వృద్ధాప్యంలో భరోసాలేని ఉద్యోగ, ఉపాధ్యాయ జీవితాలకు ఆసరా కల్పించేందుకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింప చేయడానికి గత ప్రభుత్వ విధానాలతో అతలాకుతలమైన ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు సుజాతరాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూత్ ఆరోగ్యమేరీ, నాయకులు వీరనారాయణ, విజయ చంద్రారెడ్డి, సుబ్బారావు, గురు మోహన్, ప్రకాష్ బాబు, దేవదత్తం, చెన్నయ్య, జానకిరామ్, శ్రీకాంత్, మాలే బాబు, శ్రీహరి, ఎల్లారావు, కిరణ్ బాబు, కరిముల్లా, బత్తల చంద్రశేఖర్, కేదార్నాథ్, సురేష్ కుమార్, కృష్ణారెడ్డి, శివశంకర్, శివకుమార్ రాజు, నిజాముద్దీన్, మజ్జారి చెన్నకేశవులు, కిరణ్ కుమార్, శివశంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు బాబు పాల్గొన్నారు. **బద్వేలు :** రాజీలేని సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యమని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బద్వేలులోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకాన్ని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడమే ఏకైక లక్ష్యంగా యుటిఎఫ్ చేపట్టిన పోరాటాలు చారిత్రాత్మకమైనవని ఆయన పేర్కొన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో పని చేస్తున్న యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుంటున్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు యుటిఎఫ్ పోరాటాలు సాగిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివప్రసాద్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరనారాయణ, కోశాధికారి, కె.కృష్ణుడు, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య, అట్లూరు మండల అధ్యక్షులు సి.కంటిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, పి.వి.చంద్రశేఖర్, ఎస్.మస్తాన్ వలి, పి.చక్రపాణి, బి.వి.శ్రీనివాసుల రెడ్డి, కొండయ్య, టి.పవన్ కుమార్, కె.ఈశ్వరయ్య, ఎం.శివకుమార్, రాజారావు, ఎ.వి.రమణయ్య, ఎం.నరేష్, ఓబయ్య, టి.పెంచలయ్య, ఎస్.గౌస్ బాషా, వై.రామ్మోహన్, గంగయ్య, డి.కొండయ్య, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లగట్ల నాగార్జునరెడ్డి శనివారం యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వి. మురళీకృష్ణ మాట్లాడుతూ 50 ఏళ్ల యుటిఎఫ్ ప్రస్థానంలో ఉపాధ్యాయులకు ఎనలేని సేవ చేసిందని తెలిపారు. ఉపాధ్యాయ పోరాటానికి పెట్టింది పేరన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు దసరకర్, ఓబులేసు, మహమ్మద్ రఫీ, మురళీమోహన్‌రెడ్డి, మల్లికార్జున, శివ శంకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. **మైదుకూరు :** మైదుకూరు ఉర్దూ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ జిల్లా సహాధ్యక్షుడు వై రవికుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు వనమాల రాము, గంగులయ్య, శ్రీనివాసులు, గురివిరెడ్డి, రమణారెడ్డి, జర్మన్ నాయక్ పాల్గొన్నారు.



బద్వేల్: కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న యుటిఎఫ్ నాయకులు



మైదుకూరు : యుటిఎఫ్ స్తూపం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

వయనాడ్ వరద బాధితులకు విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 400 మందికి పైగా మృత్యువాతపడ్డారని, వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, కొంత మంది జాడ కానరావడం లేదని, బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి తెలిపారు. కేరళ వరద బాధితులకు అండగా నిలించేందుకు కడప నగరంలో రైతు బజార్, లక్ష్మీ రంగా సర్కిల్ పరిసర ప్రాంతాలలో ప్రజల నుంచి రూ.4015 రూపాయలు విరాళాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలంతా బాధితులకు ఉదారంగా విరాళాలిచ్చి సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రామ్మోహన్, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి గూండాలను అరెస్టు చేయాలి : వైసిపి

ప్రజాశక్తి - కడప : విజయవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేరును తొలగించిన టిడిపి గూండాలను తక్షణం అరెస్టు చేసి శిక్షించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కే. సురేష్ బాబు డిమాండ్ చేశారు. జగన్ నేమ్ బోర్డు తొలగింపును నిరసిస్తూ శనివారం సాయంత్రం కడప ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి క్యాండిల్స్‌తో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విజయవాడలోని 20 ఎకరాల స్థలంలో రూ. 400 కోట్ల వ్యయంతో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టి ంచారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారుల పర్యవేక్షణలో జగన్ పేరు ఉన్నశిలాఫలకాన్ని ధ్వంసం చేయడం అమానుషమైన చర్య అన్నారు. ఇప్పటికైనా దాడికి పాల్పడ్డ టిడిపి గుండాలపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సిహెచ్. వినోద్ కుమార్, దేవిరెడ్డి ఆదిత్యరెడ్డి, పులి సునీల్ కుమార్, కరీముల్లా, నిత్యానంద రెడ్డి, తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, వైసీపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బడబాగ్ని నరసరాజు లేనిలోటు తీరనిది

ప్రజాశక్తి - బద్వేలు : స్నేహశీలి ఉదార స్వభావం గల వ్యక్తి అందరితో కలబోలుతనంగాఉండి అందరి ఆదరాభిమానులు పొందిన బడబాగ్ని నరసరాజు ఆకస్మిక మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని బద్వేల్ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి తెలిపారు శనివారం సంతాప సభ పెన్షనర్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అందరితో సంతోషంగా ఉల్లాసంగా ఉన్న వ్యక్తి నరసరావు అని ఆయన ఆకస్మిక మరణం అందర్నీ బాధ కలిగించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడు గంజికుంట పుల్లయ్య, సంఘ జాయింట్ సెక్రటరీ గురుస్వామి, సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముండ్లపాటి పిచ్చయ్య, సంఘ సెక్రటరీ కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న , ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, రాజు, ఆనందరావు, ప్రసాదు, సుబ్బరాయుడు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కృతజ్ఞతాయాత్రను జయప్రదం చేయండి

కడప అర్బన్ : ఈనెల 16న హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు నిర్వహించే కృతజ్ఞత యాత్రను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు శివ పిలుపు నిచ్చారు. నగరంలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం కృతజ్ఞత యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునయ్య, నారాయణ, రాములయ్య, ఓబులేసు, వెంకటరమణ, నాగేశ్వరరావు బాబు పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కడప : వైసిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ కె. సురేష్ బాబు జన్మదిన వేడుకలను శనివారం ఎన్ఆర్ఐ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇలియాస్ బి.హెచ్ , సయ్యద్ అక్రమ్ (యుఎఇ) ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్. ప్రసాద్‌రెడ్డి, రామ్ లక్ష్మణ్, సింధు, రాజా సాహెబ్, షేక్. అన్సార్, బాబు భాయ్, షేక్ గయాజ్, ఉస్మాన్, అన్వర్, అబ్దుల్ రౌఫ్ , షౌకత్, ఫారూఖ్ పాల్గొన్నారు.

ప్రక్షాళన!

ప్రజాదృష్టి

జిల్లా ఉన్నతాధికారుల బదిలీల జాతర కొనసాగుతోంది. ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు మొదలుకుని తహశీల్దార్లు, ఎంపిడి ఓలు, ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీల బదిలీలు వ్యవహారం ముగిసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కారు పాలనా యంత్రాంగంలో సమూల మార్పులు చేసింది. ఇందులో ప్రధానంగా పోలీస్, రెవెన్యూ అధికారుల బదిలీలను గుప్పిట పట్టే ప్రయత్నం కూటమి నాయకులు చేసినట్లు కనిపిస్తోంది. వైసిపి హయాంలోని రెవెన్యూ, పోలీస్ అధికారుల సమ క్షంలో ఇసుక దోపిడీ, భూకబ్జాల వ్యవహారం ఇష్టారాజ్యంగా సాగిపోయింది. తాజా బదిలీల వ్యవహారం నేపథ్యంలో కూటమి నాయకులు తనకు నచ్చని అధికారులను బదిలీ చేయాలని, అదేసమయంలో ఇష్టమైన అధికారులను గుర్తించి తమ అడుగులకు మడుగులొత్తే రెవెన్యూ, పోలీస్ అధికారులను నియమించుకుంది. ఇష్టమైన అధికారుల సహకారంతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేసుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు కనిపిస్తోంది. వైసిపి హయాంలో వైసిపి నాయకులు, కూటమి హయాంలో కూటమి నాయకులు ఇష్టా రాజ్యంగా దోపిడీ చేయడం పరిపాటిగా మారింది. కూటమి సర్కారు అధికారంలోకి రావడంతో ప్రకృతి వనరుల అక్రమ రవాణాకు బ్రేకులు పడతాయని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. వైసిపి నేతల తరహాలోనే కూటమి నాయకులు భూ కబ్జాలకు పాల్పడడం విస్మయాన్ని కలిగిస్తోంది. వైసిపి భూకబ్జాల కారణంగానే తీవ్ర అవమానకరమైన రీతిలో ఓటమిపాలు కావడం తెలిసిందే. ఇటీవల టిడిపి ప్రముఖ నాయకులు భూ కబ్జాల లావాదేవీ వ్యవహారంలో నీకు నాలుగు నాకు నాలుగు గదుల వాటా చందం అనే తీరు వెలుగులోకి రావడంతో టిడిపి నేతలు ఉలికిపాటుకు గురి కావడం తెలిసిందే. ఇంతటితో ఆగకుండా జిల్లా నుంచి పెద్దఎత్తున ప్రకృతి వనరులను దోపిడీ యథేచ్ఛగా సాగిస్తుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. రాష్ట్రప్రభుత్వం ఉచిత ఇసుక విధానం పేరుతో ఐదు రకాల పన్నులతో కలిపి టన్ను రూ.8,500 నుంచి 12,000 వరకు వసూలు చేస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా తెరమీదికి వచ్చింది. జిల్లాలోని ఇసుక రేవుల నుంచి తిరుపతి, బెంగళూరు, చెన్నయ్ వంటి పట్టణాలకు యథేచ్ఛగా అక్రమ రవాణా సాగిపోతోంది. దీంతోపాటు ఇటీవల ఓ నాయకుడు రియల్‌ఎస్టేట్ వ్యాపారులతో సమావేశం నిర్వహించి, తనకు అందాల్సిన మామూళ్లు అందించాలని, లేకపోతే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగనీయ బోమని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో వారికి ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. ఇటు వంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా సామాన్య ప్రజలకు ఒరిగిం దేమీ లేదనే వాదన వినిపిస్తోంది. రాష్ట్ర ప్రజలకు మాయమాటలు, అసాధ్యమైన హామీలతో అధికారంలోకి వచ్చిన రాజకీయ నాయకత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి


మంత్రి ఆనం నారాయణరెడ్డిని కలిసిన టిడిపి నేతలు

కొత్త పాలక మండళ్లను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా వేంపల్లె టిడిపి నేతలు కలిశారు. శనివారం ఆత్మకూరులో ఉన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి పివి రమణ, దేవస్థానం మాజీ చైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, మాజీ వార్డు మెంబరు రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి(ఎల్‌బిఆర్) కలిసి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలిపై చర్చించారు. వేంపల్లెలోని వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి పాలకమండలి పదవి కాలం మూడు నెలల క్రితం ముగిసిందన్నారు. నూతన పాలక మండలి ఏర్పాటు కాలేదని తెలిపారు. నూతన పాలక మండలిని ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. వైసిపి పాలనలో నియమించిన గండి దేవస్థానం పాలక మండలి సభ్యులు ఇంకా రాజీనామాలు చేయలేదని తెలిపారు. ఇందుకు స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి త్వరలో గండి క్షేత్రానికి దర్శించి కొత్త పాలక మండలికి నోటిఫికేషన్ జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం కొత్త పాలక మండలి ఏర్పాటుకు కూడా నోటిఫికేషన్ ఇస్తానని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి నేతలు లింగాల గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.


ఒడిబియ్యం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

అమ్మవారిశాలలో సామూహిక ఒడిబియ్యం

ప్రజాశక్తి - మైదుకూరు

పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరిదేవి (అమ్మవారిశాల) ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మహిళలు సామూహిక ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. అనంతరం మాలేపాటి పద్మజ, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో 370 మంది ముత్తైదువులకు ఒడిబియ్యం నింపే కార్యాక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

15న విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

ప్రజాశక్తి - వేంపల్లె

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సంపతి దివిజా అన్నారు. మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో వచ్చి సమరయోధుల గురించి చెప్పాలని కోరారు. ఫ్యాన్సీ డ్రస్‌లో, ప్రసంగంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఈనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం 89774 71317 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ పోటీలు వైఎస్ఆర్ సభాభవనంలో ఆగష్టు 15న ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తామన్నారు.


గంగమ్మకు నివాళి అర్పిస్తున్న గంగాధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

పొన్నతోట గంగమ్మకు ఘననివాళి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

కమ్యూనిస్టు యోధుడు, జిల్లా కమ్యూనిస్టు పార్టీలో అగ్ర నాయకుల్లో ఒకరైన పొన్నతోట వెంకటరెడ్డి సతీమణి గంగమ్మకు శనివారం ఘననివాళి అర్పించారు. మండలంలోని అంకాలమ్మ గూడూరు గ్రామంలో ఆమె 18వ వర్థంతి సందర్భంగా గంగమ్మ, వెంకటరెడ్డిల స్తూపం వద్ద రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొన్నతోట గంగాధర్‌రెడ్డి, సత్యప్రసాద్‌రెడ్డి, సరళ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో 1949 అక్టోబర్ 1న రాజుపాలెం గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల్లో కామ్రేడ్ చిన్న వెంకటన్న, పెద్ద వెంకటన్న, మారెన్న అమరులయ్యారని తెలిపారు. ఆ కాల్పుల్లో గంగమ్మ చాకచక్యంగా తప్పించుకున్నారని తెలిపారు. అనంతరం కామ్రేడ్ చెన్నారెడ్డి చెల్లెలుగా క్రియాశీలక కార్యకర్తగా పని చేశారన్నారు. నివాళులర్పించినవారిలో శివారెడ్డి, అంకన్న, రాజు, రామ్మోహన్, అజయ్ ఉన్నారు.

వేముల ఎస్ఐగా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు


ప్రజాశక్తి - వేముల



వేముల ఎస్ఐగా ప్రవీణ్‌కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వేంపల్లి ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై విచ్చేశారు. ఇక్కడున్న ఎస్ఐ ధనుంజయుడు ప్రొద్దుటూరు టూటౌన్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఫిర్యాదుదారులు తమను నేరుగా సంప్రదించవచ్చన్నారు.

ఎస్ఐ ధనుంజయుడుకు టిడిపి నాయకుల వీడ్కోలు

వేముల ఎస్ఐగా దాదాపు రెండున్నర ఏళ్లపాటు పనిచేసిన ఎస్ఐ ధనుంజయుడుకు శనివారం టిడిపి నాయకులు వీడ్కోలు పలికారు. ఆయన ప్రొద్దుటూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నేతలు ఘన వీడ్కోలు పలికారు. ఎస్ఐ ధనుంజయుడుని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, శివరాం, నాగేంద్ర, విశ్వేశ్వర్‌రెడ్డి, సత్యమారెడ్డి, బాబా, జూటూరు బాషా, ఎస్డిడి బాషా, రంగోలిపల్లి రమేష్, రవి, వెంకటేష్, ధనుంజయ, శివ, జయరాములు పాల్గొన్నారు.


ఎస్ఐలను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోలేరా..?

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పెన్నా నది నుండి ఇసుక అక్రమంగా తరలిపోతోంది. రాత్రి వేళల్లో తిప్పిరెడ్డిపల్లె, రాజుపాలెం గ్రామాల నుంచి ఇసుకను కొంతమంది తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మండల పరిధిలో రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మాముళ్ల మత్తులో వదిలేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అడపాదడపా తనిఖీలు చేస్తూ ఉన్నతాధికారులకు అనుమానాలు రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. పెన్నా తీర గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా ఇసుకను తరలిస్తే రూ.లక్ష జరిమానా, క్రిమినల్ కేసులు నమోదు వంటి కఠినచర్యలు అమలులో ఉన్నప్పటికీ స్థానికంగా అధికారులు పట్టించుకోకపోవడంతో కొంత మంది ఇష్టానుసారం ఇసుక తరలింపు చేస్తున్నట్లు తెలుస్తోంది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక విధానాన్ని


అమ్మకానికి నిల్వచేస్తున్న ఇసుక

అమల్లోకి తెచ్చింది. ఇసుక అవసరమైన వారు నేరుగా వెళ్లి ఉచితంగా ఇసుకను తెచ్చుకునే వెసులుబాటు కల్పించింది. అయితే అవసరం ఉన్నవారికి వాహనాలు అందుబాటులో లేక పోవడం, నదుల నుంచి తరలించే విధానం కష్టం కావడంతో ఇతరులపై ఆధారపడుతున్నారు. ఇదే అదునుగా ట్రాక్టర్ యజమానులు ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుకను అక్రమంగా తరలించే సమయంలో అప్పుడప్పుడు సిబ్బంది దాడులు చేపడితే వారిపై ఇసుక మాఫియా దాడులకు వెనుకాడడంలేదు. ఇలాంటి సంఘటనలు ఉన్నాయి. ఇందుకు ఎస్ఈబి ఇన్‌స్పెక్టర్, సిబ్బందిపై గతంలో జరిగిన సంఘటన నిదర్శనం. కొంతమంది సిబ్బంది ఇసుక మాఫియాతో చేతులు కలిపి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్ల ఇసుక సరఫరా విధానంలో సమూల మార్పులు వచ్చాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే ఇసుక క్వారీలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో మండల పరిధిలోని వెదురూరు, తిప్పిరెడ్డిపల్లె వద్ద ఇసుక క్వారీ అందుబాటులో ఉంచారు. తర్వాత పలు కారణాలతో మూసేశారు. అప్పటి నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీసేవ కేంద్రాలలో ఇసుక కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే ఇతర ప్రాంతాలలోని క్వారీల నుంచి సరఫరా చేశారు. ఆ తరువాత కొన్ని నెలల నుంచి నూతన ఏజెన్సీల ద్వారా సరఫరా చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, వైఎస్సార్ గృహ నిర్మాణాలకు ఉచితంగా సరఫరా చేస్తు వచ్చారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాత్రి వేళ అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాపై నిఘా పెంచి కట్టడి చేయాల్సి ఉంది. అలాగే సొంతశాఖ సిబ్బంది పనితీరుపై కూడా నిఘా ఉంచి ఇసుక తరలింపునకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

గండిక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

రెండు గంటలపాటు ట్రాఫిక్‌లో నిలిచిపోయిన వాహనాలు, భక్తులకు తప్పని తిప్పలు


ఆంజనేయ స్వామి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరుప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలో మొదటి శ్రావణమాస శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. గండిక్షేత్రంలో రాయచోటి, వేంపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలు అధికమై రెండు గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములు అంజన్నకు చేసిన అలంకరణ భక్తులను అలరించింది. స్వామి దర్శనానికి భక్తులు బారులుతీరారు. దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య, దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్కే వ్యాలీ సిఐ గోవింద్‌రెడ్డి, వేంపల్లి సీఐ సురేష్‌రెడ్డి, ఆధ్వర్యంలో వేముల ఎస్ఐ ధనుంజయరెడ్డి, చక్రాయపేట ఎస్ఐ వినోద్‌కుమార్, ఆర్కే వ్యాలీ ఎస్ఐ రంగారావు ఆయా స్టేషన్ల పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, ఎఎండి వెంకటరెడ్డి, వైద్య అధికారి వాణి, సిహెచ్ఒ వెంకట్రామిరెడ్డి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని నేరుసుపల్లె గ్రామ యువత భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ, మాజీ చైర్మన్ వెంకటస్వామి, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

– శ్రావణ శనివారం సందర్భంగా దశరథ మహారాజు దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అన్న ప్రసాదం దాత మేడిశెట్టి చిన్న వెంకటసుబ్బయ్య కుమారులు వెంకట సుబ్బయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, రామాంజులు వారి కుటుంబ సభ్యులు, ధర్మకర్త, భక్తులు పాల్గొన్నారు. దశరథ మహారాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

గండిక్షేత్రంలో తాగునీరు పంపిణీ

వేంపల్లె : శ్రావణమాసం సందర్భంగా గండికి కాలినడకన వెళ్లే భక్తులకు మానవతా సేవా సంస్థ సభ్యులు తాగునీటిని పంపిణీ చేశారు. శనివారం శ్రావణ శనివారం సందర్భంగా వేంపల్లెలోని రాయచోటి రోడ్డులో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామని సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి తెలిపారు. అలాగే కుమ్మరాంపల్లె గ్రామ సమీపంలో ఉన్న శ్రీకృష్ణుడి ఆలయం సమీపంలో అన్నదానం ఏర్పాటు చేశారు. గండి దేవస్థానం చైర్మన్ కృష్ణతేజ, మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు బాలాజీ, గోపి, సభ్యులు పాల్గొన్నారు.

అంజన్న సేవలో ట్రిపుల్‌ఐటి విద్యార్థులు

గండి శ్రీ వీరాంజనేయ స్వామి సేవలో ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి విద్యార్థులు భక్తులకు సేవలు చేశారు. మొదటి శ్రావణ శనివారం సందర్భంగా గండి క్షేత్రానికి భక్తులు భారీగా సంఖ్యలో వచ్చారు. 3,8,14 ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు గండిక్షేత్రంలో క్యూ లైన్‌లో భక్తులకు సేవలు అందించడంతోపాటు ప్రసాదాలు పంపిణీ చేశారని ప్రోగ్రాం అధికారులు విశ్వనాథ్‌రెడ్డి, అపర్ణ, పిఆర్ఒ తిరుపతిరెడ్డి చెప్పారు. డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డీన్ అకాడమిక్ రత్నకుమారి సహకారంతో గండి క్షేత్రంలో విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ మధుసూదన్, విద్యార్థులు పాల్గొన్నారు.


మానవత సభ్యులు ఏర్పాటు చేసిన తాగునీరు

గెస్ట్ ప్యాకల్టీలకు హోదాను మార్చాలి


ప్రజాశక్తి - వేంపల్లె


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నజీర్

ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్‌ఐటిల్లో పనిచేస్తున్న గెస్ట్ ప్యాకల్టీలకు హోదాను మార్చాలని హోం మంత్రి అనితను ఆర్జీయూకేటీ కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుసేన్ కోరారు. శనివారం కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ గెస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ఉన్న మంత్రి అనితకు ఆయన వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టు డిసిగ్నేషన్ ఇవ్వకపోవడంతోపాటు రూ.25 వేలు వేతనంతోనే ఆరేళ్లుగా వెట్టిచాకిరి చేయించుకున్నారని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ఏమి వర్తించలేదన్నారు. మిగతా ప్యాకల్టీకి రూ.33 వేలు వేతనం ఇస్తున్నట్లు చెప్పారు. 2021లో ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 110 ప్రకారం ఎలాంటి జీతభత్యాలు పెరగలేదని వివరించారు. గతంలో టిడిపి పాలనలో ఉద్యోగులుగా ట్రిపుల్‌ఐటిలో చేరామనే ఉద్దేశంతో ఎలాంటి బెనిఫిట్స్ రావడం లేదన్నారు. ఇందుకు స్పందించిన హోంమంత్రి అనిత మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు నజీర్ చెప్పారు. మెటర్నిటీ లీవ్‌లతోపాటు జీవో ప్రకారం ఏమీ రావాలో అన్ని ఇప్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు మంత్రి ఫారూఖ్ ప్రొద్దుటూరుకు రాక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు


మాట్లాడుతున్న వివిఎస్ ముక్తియార్

రాష్ట్ర లా, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫారూఖ్ ఆదివారం ప్రొద్దుటూరుకు రానున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.యస్. ముక్తియార్ తెలిపారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొద్దుటూరు అంజుమన్ అహ్లెఇస్లాం ఆధ్వర్యంలో ఫారుఖ్‌తోపాటు ఎంఎల్ఏ నంద్యాల వరదరాజులరెడ్డికి సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాలులో ఉదయం 11గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. తనతోపాటు టిడిపి ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. మంత్రి ఫారుఖ్ టిడిపి పార్టీ ఆవి ర్భావం నుంచి ఉన్న సీనియర్ నాయకుడని తెలిపారు. స్థానిక మసీదులు, ఖబరస్తాన్, చర్చిల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి పరిష్క రించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముక్తియార్ కోరారు. సమావేశంలో నాయకులు ఖలీల్ పాల్గొన్నారు.

పల్లేటి కులశేఖర్ మరణం తెలుగు నాటకరంగానికి తీరని లోటు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



రైల్వేకోడూరుకు చెందిన సుప్రసిద్ధ నాటక రచయిత బహుముఖ ప్రజ్ఞాశాలి కళారత్న పల్లేటి కులశేఖర్ మృతి తెలుగు నాటక రంగానికి తీరనిలోటని కడప జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి ఆయన గుండెపోటులో మరణించిన వార్త దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. కులశేఖర్ సాహిత్యంలో అన్ని ప్రక్రియలలో రచనలు చేశారని, 66నాటకాలు రచించి, 10సార్లు ఉత్తమ రచయితగా నంది అవార్డులను పొందారన్నారు. తాను రచించిన నాటకాలకు 88 నంది అవార్డులు వచ్చాయన్నారు. బహుముఖ బ్రజ్ఞాశాలి అయిన కులశేఖర్ ఆరుమంది ముఖ్యమంత్రులచే, ముగ్గురు గవర్నర్లచే సత్కారాలు పొందారన్నారు. రేడియో, టి.వి., సినిమా రంగాలలో అపురూపమైన ప్రతిభను కనబరచిన పల్లేటి కులశేఖర్ మన జిల్లా వ్యక్తి కావడం మనకు గర్వకారణమన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్


దోమల నివారణ మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని సబ్ యూనిట్ వైద్యాధికారి సిద్దయ్య తెలిపారు. శనివారం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోటున్తలపల్లిలో నిల్వ లున్న నీటిలో, నీటి తొట్టెలో దోమల నివారణకు సైఫోనోత్రిన్ పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమకాటుతో మలేరియా, డెంగీ, చికెన్ గన్యా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయని ప్రజలకు వివరించారు. ప్రజలకు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శైలాబీ, ఆరోగ్య కార్యకర్తలు షీబారణి, రమాదేవి, ఆశా కార్యకర్త రాజాబీ, ప్రజలు పాల్గొన్నారు.

ఏటూరు కాలువకు పైపులైన్ ఏర్పాటు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని ఏటూరు కాలువలో పైపులైన్లు ఏర్పాటు చేశారు. బళ్లారి–నెల్లూరు హైవేలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఏటూరు కాలువ వద్ద వంతెన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం కెసి కాలువకు నీరు విడుదల కావడంతో రైతులకు ఇబ్బందులు జరగకుండా నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేపట్టారు. విశ్వనాథపురం వద్ద నుంచి మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోకి హైవే రోడ్డు పనులు జరుగుతున్నాయి. విశ్వనాథపురం గ్రామం వద్ద పంట కాలువలు అధికంగా ఉండడంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారు.




డిఎస్‌పిని సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ సంజీవరెడ్డి

ఉన్నత ఆలోచనలు మంచి జీవితాన్నిస్తాయి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఉన్నత ఆలోచనలు మంచి జీవితాన్ని ప్రసాదిస్తాయని జమ్మలమడుగు డిఎస్పి హుస్సేన్ పీరా తెలిపారు. స్థానిక సాయి శివాని ఫంక్షన్ హాల్‌లో శ్రీ షిర్డీసాయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎన్.హైమవతి, ప్రిన్సిపల్ కర్రు సంజీవరెడ్డి అధ్యక్షతన శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పి మాట్లాడుతూ ఇంటర్‌లో ప్రవేశించిన విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంచి ఆలోచనలతో మెలగాలన్నారు. విద్య ఒక్కటే జీవితాన్ని ముందుకు తీసుకెళుతుందన్నారు. తప్పుడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్ హైమవతి మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదవాలన్నారు. ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, శ్రీ షిర్డీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధ మాట్లాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్పితోపాటు జమ్మలమడుగు, అర్బన్, రూరల్ సిఐలు కరుణాకర్, గోపాల్‌రెడ్డి, ఎస్ఐ కల్పన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ టాపర్స్ జమ్మలమడుగు విద్యార్థులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్


సి.చందు 9.33


పి. చాందిని 9.33

యోగి వేమన విశ్వవిద్యాలయం విడుదల చేసిన రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి యూనివర్సిటీ టాపర్స్‌గా రావడం పట్ల జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రశేఖర్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న బిఏ ఎకనామిక్స్ ఆనర్స్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, యూనివర్సిటీ ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. బిఏ ఎకనామిక్స్ ఆనర్స్ విభాగంలో ఎ.మాధవి 9.67, సి.చందు 9.33, పి.చాందిని 9.33, బి.గౌరీ మోహన్ 9.33, కె.సౌజన్య 9.33, ఎన్.ప్రమీల 9.33, కె.హారిక 9.33, కె.శ్రీనివాసులు 9.0, వై.శివకిషోర్‌రెడ్డి 9.0, ఎమ్.సతీష్ కుమార్ నాయక్ 9.0, నాలుగవ సెమిస్టర్ ఫలితాల్లో పి.ప్రియాంక 9.13, జి.పవన్ 9.40, జి.విశ్వనాథ్ 8.30, ఎమ్.పార్థసారథి 8.40, కె.రవికుమార్ 8.13, జి.ఈశ్వర్ 8.8, పి.శివకుమార్ 8.7 పాయింట్లతో ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ప్రిన్సిపల్, ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి, బాబూరావు, వైస్ ప్రిన్సిపల్ డిసి సంజీవరెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

డిగ్రీ ఫలితాల్లో ఎస్‌విడిసి విద్యార్థులకు యూనివర్సిటీ ర్యాంకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు వైవియు విడుదల చేసిన 2,4వ సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకులు సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరి నారాయణ తెలిపారు. రెండవ సెమిస్టర్ ఫలితాల్లో బిఎస్సీ హానర్స్ జువాలజీలో మంజులత, మాధవి, తేజశ్విని 10కి 10 జిపిఎ, బిఎస్సీ బయోటెక్నాలజీ లో జ్ఞానశ్రీ 10కి 10 జిపిఏ సాధించారన్నారు. బిఎస్సీ జువాలజీలో తస్లీమ్, చందన, లాలస, ప్రవీణ 9.75, శాంతి, ఆస్మా, సాత్విక 9.50, స్నేహా, తన్మయ్ 9.25, నిత్య, తేజస్విని 9.17, తస్లీమ్, దేవిక 9 జిపిఎ, బిబిఎ కోర్సులో అమీర్ బాష 9.75, గంగా మహేశ్వరి 9.33, బిసిఏలో నూరిన్ 9.42, జయశ్రీ 9, బిఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో సుప్రజ 9.42, లక్ష్మీ ప్రసన్న 9, బికాంలో హసీనా 9.50, పరిమళ 9.17, 4వ సెమిస్టర్ ఫలితాల్లో బిఎస్సీ బిజడ్‌సి గ్రూప్‌లో షబానా 9.76, రిహానా 9.71, సమియా, అనుష్క, అల్యు రాణి 9.55, సుశీల్ 9.40, మానస 9.31, అపర, రుబీనా, సమ్రీన్ 9.28, నవ్య, ముస్కాన్ 9, ఎంఎస్సీఎస్ విభాగంలో రవికిరణ్ 7.76, బికాంలో ధనశ్రీ 8.95, బిబిఏలో వినయ్ 8.66 సాధించారన్నారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మహ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపాల్ శారద, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రామమోహన్, హెచ్ఒడిలు మౌనయ్య, అజ్రా, గౌరీ శంకర్, గంగా భవానీ అభినందించారు.


పనులు పరిశీలిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

శుభ్రమైన నీటిని అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు శుభ్రమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. తాగునీటికి సంబంధించిన మోటర్లను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ దొమ్మర నంద్యాలలో ఉన్న మంచి నీటి ట్యాంక్‌ను శుభ్రపరిచే నిమిత్తం పట్టణానికి రెండు రోజులు మంచి నీటి సరఫరా ఆపేయడంతో స్థానిక ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, టిడిపి ఇన్ ఛార్జి భూపేష్ రెడ్డి సౌజ న్యంతో దాదాపు 20 ట్యాంకర్లతో సరఫరా చేశామన్నారు. జమ్మల మడుగు నగర పంచాయతీ పరిధిలోని కాలువల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయని వివ రించారు. మైలవరం ఉత్తర కాలువలో జంబును తొల గించామని తెలిపారు.